Reg. No. 1118. 315863

విడిపత్రిక అణ్ణార

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS. Monday, 6-12-1943 No. 207

తుంగభద్రా నీటి విభజన

మద్రాస్ హైద్రాబాద్ ప్రభుత్వాల అనుకూలవైఖరి

సర్. ఎ. రామస్వామి మొదలియార్ కృషిఫలితం

మదరాసు, డిశంబరు 6:—

ఇటీవల మదరాసుప్రభుత్వము తుంగభద్రా ప్రాజెక్టు విషయమై ఎక్కువ శ్రద్ధవహించి, అనతికాలమునసే నిర్మాణమును ప్రారంభించుటుద్దేశ్యముతో, కృషిచేయుచున్నది.

తుంగభద్రానది నీటిపంచకమువిషయమై మదరాసు, హైద్రాబాదు ప్రభుత్వముల మధ్య అంగీకారము కుదరనందువల్లనే ప్రాజెక్టునిర్మాణము ఇంతకాలము ఆగవలసి వచ్చింది. ఈ విషయమై మదరాసు ప్రభుత్వము, హైద్రాబాదు ప్రభుత్వమునకు తరచు వ్రాసియుండెను గాని సంతృప్తికరమగు సమాధానమును పొందియుండలేదు. అందుచే మదరాసు ప్రభుత్వమువారు ఈ తగాదా పరిష్కారమున కొక్కటి కలిగించుటకోవలసిందని ఇండియాప్రభుత్వమును కోరియున్నది. అందుపై ఇండియాప్రభుత్వ సప్లయికాళా సభ్యులైన సర్ ఎ. రామస్వామి మొదలియారుగారు "తమంతట తామే" మదరాసు, హైద్రాబాదు, మైసూరు ప్రభుత్వములతో సంప్రదింపుల జరిపిరి. హైద్రాబాదు ప్రభుత్వం, రామస్వామి మొదలియారుగారి సలహాలు నంగీకరించినట్లును, ఇండియాప్రభుత్వంవారు నియమించినన్ను విచారణకర్త తీర్పువకు కట్టుబడి యుండుటకు కోడ సమ్మతించినట్లును తెలియుచున్నది.

సర్ రామస్వామి మొదలియారుగారు హైద్రాబాదులో ప్రసంగముల సందించిన పిమ్మట మదరాసుప్రభుత్వంవారి కోర్కెలను, అభ్యంతరములనూ, విచారణకుపోవలసిన అంశములనూ తెలుసుకొని, మదరాసు ప్రభుత్వమునకునూ, హైద్రాబాదు ప్రభుత్వమునకునూ సంతృప్తికరముగ నుండునట్టి విచారణకర్త (ఆర్బిట్రేటర్) నియమించ బడునని తెల్పిరట! ఈ పదవికి ఒక హైకోర్టుజడ్జిని నియమించవచ్చుననీ, అదిన్నీ 1944 జనవరి మాసము ముగియకముపే జరుగవచ్చుననియు తెలియుచున్నది.

సర్ రామస్వామి మొదలియార్ గారు తుంగభద్రానీటిపంపకంవిషయమై కక్షిదారులుగా నున్న మూడు ప్రభుత్వములతోనూ ప్రాజెక్టు సత్వర నిర్మాణావశ్యకతను గురించి దీర్ఘముగ చర్చించి, ముఖ్యంగా హైద్రాబాద్, మద్రాసు ప్రభుత్వాలను ముఖ్యులుగా చేసిరని చెప్పవచ్చును.

మద్రాస్ ప్రభుత్వం, ఇండియాప్రభుత్వమును ఈ తగాదావిషయమై జోక్యం కలిగించుకోవలసిందని కోరిన పిమ్మట (ఈ విషయం బజ్జెట్‌లో జరిగిన రాయలసీమార్థిక మహాపభలో శ్రీ యుస్. వి. రామమూర్తిగారు తెలిపినారు) సర్. రామస్వామి మొదలియార్ గారు, ప్రాతిపదికకు సంబంధించిన విషయములను సూత్రీకరించుట గమనింప తగినది.

సర్ ఎ. రామస్వామి మొదలియార్ గారు ఈ పనిమీద హైద్రాబాద్, మైసూర్, మద్రాస్ ప్రభుత్వములతో చర్చించనున్నారని గత 29 వ తేదీన ప్రకటించినాము.

ఈవిషయమై యథార్థమేమని సర్ రామస్వామి మొదలియార్ గారు మా ప్రతినిధికి తెలిపిన వివరములను 4 వ తేది పత్రికలో ప్రకటించియున్నాము.

అనతికాలమునసే ఈతుంగభద్రా ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమము ప్రారంభించుచున్నని ఆసేచ సంవత్సరాలుగ దానికొరకు కలవరించుచున్న ఆంధ్రులు మనోరథసిద్ధి పొందెదరని ఆశింపబడుచున్నది.

క్రిప్సు, అమెరీలను ధిక్కరించిన దేశారాధకుడు

గొప్పసంకల్పబలంగలస్థిరచిత్తుడు

సైనికులకు పోలీసులకు ధర్మమును బోధించిన పాలకుడు

మద్రాసు సభలో డా॥ రాఘవేంద్రరావుగార్చి జయకరు వ్రశంస

చెన్నపురి, డిసెంబరు 6:—

నిన్నసాయంకాలము విక్టోరియా పురమందిరమున కి॥ శే॥ డా. ఈడుపుగంటి రాఘవేంద్రరావుగారి చిత్రపటమును ఆవిష్కరించుచు, డా. జయకరుగారు కీర్తికాయుడైన ఆ మహానాయకుని సంకల్పబలమును, అసదృశమగు ధైర్యసాహసములను, దేశసేవారతిని, పాస్థానిక పరిజ్ఞానం గల దూరదృష్టిని ప్రశంసించిరి.

ఈసందర్భమున క్రిప్సు రాయబార కాలపునాటి విశేషాంశములను వెల్లడించి ఆ చరిత్రాత్మక సమయమున కేవలము కొసప్రాణముతో నున్న డా. రావుగారు క్రిప్సు పుత్రత్రయుల నెదుర్కొని భారత ఆత్మగౌరవమును నిలబెట్టిన ఘనతనాన్ని వివరించిరి.

శ్రీ వెజవాడ రామచంద్రారెడ్డిగారి తోడ్పాటుపై సర్ ముత్తా వెంకటసుబ్బారావు గారు సభ కధ్యక్షత వహించిరి. విక్టోరియా పురమందిర మంత్రయు శ్రీ పురుషుల తోనూ, విద్యార్థులతోనూ నిండియుండెను. శ్రీ రాఘవేంద్రరావుగారు చిత్రపటము వేదిపైవే ఏర్పాటుచేయబడెను.

రైటానరబిల్ శాస్త్రి, సర్ రామస్వామి మొదల్యారు, సర్ ఆర్. కె. షణ్ముగంచెట్టి సర్ ఎన్. గోపాలస్వామయ్యంగార్, శ్రీ పిశాపురం యువరాజా, సమరరాజా, సర్ ఎం. ఏ. ముత్తయ్య చెట్టియారు, డా॥ లక్ష్మణస్వామి మొదల్యారు, శ్యా॥ సోమయ్య, ఒ. పుల్లారెడ్డి, ని. రామకృష్ణ, సర్ అల్లాడి కృష్ణస్వామయ్యర్ శ్రీ వి. గోవిందరాజాచారి మున్నగు ప్రముఖులు సభనలంకరించిరి. పెక్కు పత్రములకు చెందిన పెద్దలు, స్త్రీలు, పురుషులు అపూర్వముగ నిచట నేడు సమావేశమగుట చూచితిమని రాజగోపాలాచారిగారు సభలోనికి రాగానే తమ చెవిలో రహస్యముగ చెప్పెనని డా॥ జయకరుగారు తమ ప్రసంగములో తెలుపుచూ అది మీ పౌరసభ్యత్వమకు మంచి చిహ్నమో కాదో మీకే తేల్చుకొనుడని తెలిపిరి శ్రీమతి టి. సూర్యకుమారి ప్రార్థనతో సభ ప్రారంభమయ్యెను.

శ్రీ ఎం. రామనుజారావు నాయుడుగారు సమ్మానసంఘ నివేదికను సమర్పించి పలువురు ప్రముఖులు పంపిన సందేశములను జదివిరి.

వ్యక్తిత్వము గల మహాశయుడు

అధ్యక్షులు సర్ ఎమ్. వెంకటసుబ్బారావుగారు రిట్లు చెప్పిరి:—

మేధనమానసైర్యమును, నిశ్చలత్వమును గలట్టియు, దేశశ్రేయమునకు సర్వము త్యాగము చేసినట్టియు, భారతదేశపుపుత్ర రత్నమైనట్టి మనోశయుని స్మరించుటకు మనము చిన్నట సమావేశమై యున్నాము. డా॥ రాఘవేంద్రరావుగారి రాజకీయ వ్యూహరచనా సామర్థ్యమును పరిపాలనాదక్షతను, రాజనీతి పరిజ్ఞానమును చాలామంది ప్రశంసించియున్నారు. అదృష్టవశాత్తు ఆయనకు తిరుపతినూన సామర్థ్యము కలిగెను. ఆయన వ్యక్తిత్వము గల మహాశయుడు. ఈ ద్యోగమునకు దున్నన ప్రతిపక్షవర్గమునం దున్నను ఆయన ఈ వ్యక్తిత్వమును ప్రదర్శించుచుండెను. ఆరోగ్యము సరిగా లేకపోయినను ఆయన రాజప్రతినిధి కార్యనిర్వాహక సభలో చేసిన పని ఆతని నిరుపమాన త్యాగనిరతికి నిదర్శనము. ఆయనను గూర్చి వ్యాపించియున్న కథనములన్నియు, ఆతని శీలసంపత్తిని, స్వాతంత్ర్యమును వేనోళ్ల చాటుచున్నవి. ఆయన శూరుడు. ఇతరుల యెడల మర్యాదతో ప్రవర్తించువాడు. సంకల్పబలము, ధైర్యము కలవాడు ఆసేచక విషయములలో ఆయన శ్రద్ధ వహించుచుండెనని ఆయన గ్రంథభాండాగార మును చాటుచున్నది. ఆత్మగౌరవమాయన స్వాతంత్ర్యానురక్తికి మెరుగు పెట్టెను.

జాతీయ ఆత్మగౌరవము అవసరము

మేధాశక్తి విపరీతముగా నున్నను మనము తక్కువస్థితిలో నున్నందుకు మాకు ఆశ్చర్యము కలుగుచుండును. మనలో నందరికి ఆత్మగౌరవము తక్కువగా నున్నదని నేను చెప్పనుగాని చాలామందికి ఆత్మగౌరవము తక్కువగా నున్నదని చెప్పుటకు చింతించుచున్నాను. ఉన్నతోద్యోగములం దున్న భారతీయులకు సైతము రంగుభేదము అందోచినరావు నాకిపుడు స్మరణకు వచ్చుచున్నాడు ఆప్పుడు నాపెంటనుండిన మోతీలాల్ నెహ్రూ "ఇతడు కాంగ్రెసు చరిత్రలో ప్రధానపాత్రను వహించగలడు" అని నాతో అనినాడు. కాని కాంగ్రెసుతో ఒకనాడు దాను తెగతెంపులు చేసుకొనుసమయము వచ్చునని ఆయన యెంతమాత్రము వూహించి యుండడము. వారిద్వయా భేదాభిప్రాయములు గలిగియుండినను చాలాకాలము కలసి పని చేసికి కాని కాంగ్రెసు వాస్తవికరాజకీయపు పుంతలుండి కప్పదాటిని బట్టుచున్నదని మా వలెనే ఆయనయు త్వరలో గ్రహించగలరెను. స్వరాజ్యపార్టీస్థాపనలో గట్టిగ పనిచేసిన కాసనసభలో చిరకాలము సభ్యుడిగనుండి, హోంమెంబరై, చివరకు మధ్యమాగాణముల గవర్నరుపదవిని నిర్వహించెను.

పోలీసువారికి సైనికులకు వారి ధర్మమును తెలియజెప్పెను

పోలీసులు, సైనికులనుండి వచ్చిన కితాబులు ఆయన పదవ జాచి తేకతేక వీరినుండి ఎటుల సంపాదించితిమ్మో అని ఆయన నాకు ప్రశ్నయు వుడిగితిని. ఇకెంతపని అని తేల్చివేసెను. "మీరు ప్రజాసేవకులు. మీయజమానులు ప్రజలు. మీరు తిసేది వారి పుష్పవారికి సేవచేయుట మీ ధర్మమని మరకండి, ఆవనది ఇంగ్లండులో ఎచ్చట బట్టి: ఆచ్చట కనులకు కట్టును. ఆట్టి వాతావరణమునందు శిక్షణంచిన రక్షకభటులకును యెంత వ్యత్యాసమున్నదో మనకు తెలియదా? రావుపోలీసులకీ విధిని నూత్నముగ బోధించి మందలించెను. వారిని నుంచిమాటచేసుకుని వారి ఆదరాభిమానముల తృప్తిలో సంపాదించెను. పాశ్చాత్య గవర్నర్లకన్నా ఇతడు గవర్నరుగా ఎండిన యెన్నోరెట్లు మర్యాదతో మెలగి మన్ననలకు పాత్రుడై భారాపరిపాలనచేత్తటలుపుడవలెనో ఆదర్శవర్తనుడై నాడు (హర్షము).

అమెరీలో డికొనిన విధం

భారతకార్యదర్శి కార్యాలయమున ఏమిజరుగునో మన కెవరికిని తెలియదు. ఆ అంధకారమైన రహస్యగృహమునలో నిజ కాంతికిరణముల ప్రవరించినవారులేరు. ఆట్టి చోట ఆపరిమితమగు ధీరతతో, డాక్టరు రాఘవు తన విధిని నిర్వర్తించినాడు. తానను కుటుంబమునకు ఏకైక ఆధారమని భీతిజెందక, ఒక ముష్టింగాచెలి కానిని తన వంకకు డిప్పకొని కరుడుగట్టిన సామ్రాజ్యవాదులతో భారతప్రజాప్రతినిధిగను ధైర్యముతో యెదిరి 'జీ అనిన' 'ఫీ' అని భారతగౌరవము నినుమడింపజేసినాడు. దానిని చూసి అమెరీ ఆయనతో ఒకపుడు ఇలా అన్నాడట. "డా॥ రావూ, మీ అభిప్రాయంలో వీక్షించేది మీ ఇద్దరే. కాని మీకిక భిన్నాభిప్రాయులు పెక్కుమంది ఉన్నారు." దానికి రావుగారు ఈ సమానం ఇచ్చారు. "మేమిద్దరమూ ఇండియనులము, మిగతా వారు ఆంగ్లో ఇండియనులు" అంత అమెరీ నిరుత్తరుడయ్యెను



వీరిహితాన్ని *** వీరు పాటించియుండిన భారతదేశ నవీనస్థ పరిష్కారమై యుండెడిది.

— డా. జయకరు.

కలకత్తాపై పట్టపగలు విమాన దాడి

పెక్కు బాంబులు వేయబడెను కాని నష్టము మాత్రం స్వల్పం

కలకత్తాకు డిఫెన్సు మెంబరు ప్రయాణం

కలకత్తా, డిసెంబరు 5:—

ఆదివారంనాడు పగటిపూట జపాను బాంబర్ విమానాలు కలకత్తామీద దాడి జరిపినవి. శత్రువిమానాలు చాల బాంబులను విసిరినవనీ, అందుమూలాన కలిగిన నష్టం మాత్రం స్వల్పమేననీ, కొందరు గాయపడిరనీ ప్రాచ్యభారత సంయుక్త యుద్ధ కార్యాలయంవారు ప్రకటించారు.

ఫైటర్ విమానాల తోడ్పాటుతో శత్రు బాంబర్ విమానాలు రెండు శ్రేణులుగా వచ్చి దాడి జరిపినవని న్యూఢిల్లీనుండి వెల్వడిన ప్రకటనద్వారా తెలుస్తున్నది. శత్రు విమానములు డీకొని పోరినవి. విమానప్రతిఘటనశక్తులు విశేషంగా గ్రహించినవి.

శత్రువిమాననష్టం

రెండు శత్రువిమానాలు కూలినవి. మరి నాలుగుకూడా కూలివుండవచ్చునని న్యూఢిల్లీప్రకటన తెలియజేస్తున్నది.

కొంతమందికి మంచి గాయములం గలిగిన వని తెలుపబడినది.

నగటిదాడి ఇదే ప్రథమం

కలకత్తాపై పట్టపగలు శత్రువిమానదాడి జరగడం ఇదే మొదటిసారి. ప్రజలు దాడి వల్ల భీతిచెందక నిబ్బరంతో వున్నారు.

విమానప్రతిఘటన ఫిరంగుల శబ్దాలకు తాళలేకనే మిత్రరాజ్య ఫైటర్ విమానాలు నిరంతరాయంగా పెంబడించడంచేత శత్రువిమానాలు చాల యెత్తునసే వుండి పోవలసివచ్చింది.

మంత్రిగారి తనిఖి

దాడి అనంతరము చెంగాల్ ప్రధాని సర్ నజీముద్దీన్ బాంబులు పడిన ప్రాంతాలను సందర్శించారు శత్రువిమానదాడి రక్షణోపాయాలను గుత్తించి ప్రజలతో ప్రధాని చాలసేపు ముచ్చటించాడు. ప్రధానివెంట కలకత్తా పోలీస్ కమిషనర్, ప్రభుత్వకార్యదర్శులు వెళ్ళారు.

సర్ ఫిరోజ్ కలకత్తా ప్రయాణం

న్యూఢిల్లీ, డిసెంబర్ 5:—

వైస్రాయి కార్యవర్గంలో దేశరక్షణ శాఖ సభ్యుడైన సర్ ఫిరోజ్ ఖాన్ నూన్ కలకత్తాపై విమానదాడిమీట వినగానే, కలకత్తాకు ప్రయాణమైనారు.

వేసవికి పూర్వము రెండవరంగం ప్రారంభము

బెహరానుసంభాషణల పర్యవసానం

లండను, డిసెంబరు 6.—

రెండవరంగం విషయమై చర్చించి, దానిని అమలు జరిపే నిధానాన్ని గురించి స్టాలిను, చర్చిలు, రూజువెల్టులు బెహరానులో వీక్షాభిప్రాయాలకి వచ్చారని లండనులోని విషయజ్ఞులు భావిస్తున్నారు.

వేసవిలోగా యూరపుమీద భూమ్యాకాశమార్గాల మిత్రమండలి ఏకంగా గట్టి దెబ్బతీస్తుందని అనుకుంటున్నారు. రష్యా మొదటినుంచీ నూచిస్తునట్లుగా పశ్చిమయూరపుకి అమెరికను బలములం పడువచ్చును. అక్కడి జర్మనుసేనలు శత్రురవాదారిమార్గములు విశేషించి వున్నవి. సమీప, మధ్యప్రాచ్యములలో శిక్షణ పొందివున్న మిత్రబలముల వినియోగార్థం ముస్సురు పెద్దలు బెహరానులో సమాలోచనలు జరిపిరని తెలుస్తున్నది. బాల్కన్‌రంగంలో కండా అంగ్ల - అమెరికనుబలాలు రవ్వను సేనలతో కలసి దండు సాగిస్తవని అనుకుంటున్నారు. పశ్చిమంనుండి వచ్చే మిత్రబలాలను ఆదేసమయంలో పోలండుమీదుగా నచ్చే రష్యనుబలములు కలుసుకొంటవని భావిస్తున్నారు.

బెహరాన్ సమావేశం శాలసుర్తోజులు జరిగిందనీ, గురువారంనాటితో ఆఖరైందనీ ఇస్టాన్‌బుల్‌లోని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వర్తమానం పంపినాడు.

సర్వం సిద్ధం

చర్చిల్ ప్రధాని సంకల్పించినట్లుగా సైనికసమీకరణ, ఆయుధసముల, అగ్నివర్షక సాధనముల ఉత్పత్తి జరిగిపోయింది. శత్రువుపై బాంబుతీయడమే తరువాయి. సర్వం సిద్ధం.

జర్మనీ ప్రజలను వాజీలబారినుండి తప్పించవలెనని, దుష్టులైన వాజీలు చేసిన క్రూరకృత్యములకు శిక్ష విధింపబడవలెనని సాటి మిత్రరాజ్యములతో రవ్వనలు వీక్షిస్తారు.

రష్యా : జర్మనీ

అయితే జర్మనుప్రజలకు నాజీలకుగల భేదం వున్నదని వాస్తవిక దృక్పథంగల స్టాలిన్ గ్రహించాడట. యుద్ధానంతరం జర్మనీకి ఒక ప్రభుత్వం సుస్థిరంగా వుండవలెనన్నదే స్టాలిన్ అభిప్రాయమట. కాని తిరిగి జర్మనుల చుమ్మకునంవల్ల రష్యా ప్రమాదానికి లోనుకాకుండా వుండవలెనని స్టాలిన్ దృఢసంకల్పుడై వున్నాడట.

యుద్ధంలో పట్టువడిన జర్మనులతో తమకు గల అనుభవములనుబట్టి, నాజీసిద్ధాంతాలు జర్మనులకు బాగా వంటబట్టిపోయినవనీ, క్రమంగా వాటి ప్రభావాన్ని తొలగించేనిమిత్తం జర్మనుల మధ్యన వేగాకర్షకమైన ప్రచారం సాగరలసివుంటుంపనీ రవ్వనలు విశ్వసిస్తున్నారు. నాజీలుసల్పిన ఘోరకృత్యములవలన జరిగిన భీభత్సాన్ని తొలగించి, తిరిగి పట్టణాలను పునర్నిర్మించుకోవడంలో జర్మనుల క్రమశిక్షిని రవ్వనులు వినియోగించుకుంటారని తెలుస్తున్నది.

సమీప ప్రాచ్యమునుండి మిత్రబలములను యుద్ధసన్నాహంతోసం మిత్రమండలి వినియోగించే పత్రికలో టర్కీకైఖరి ఆసమయంలో చర్చనీయాంశం కాగలదు.

త్రిరాజ్యాధిపతుల సమావేశం

పత్రికా విలేఖరులకు జరిగిన నిరాదరణ

కెయిరో, డిసెంబరు 5:—

కెయిరోలోని యూటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు.

బ్రిటిషుప్రభుత్వ ప్రచారణ శాఖామంత్రి యగు బ్రెండెనుబ్రాకెనుగారికిన్నీ, అమెరికా ప్రభుత్వ వార్తాప్రచారణ శాఖాకార్యదర్శి యగు ఎల్మరు డేవిసుగారికిన్నీ మిత్ర రాజ్యాల పత్రికావిలేఖరులు సుమారు 70 మంది తరలిన ఏర్పడిన ఒక కమిటీ యీ క్రిందిరీతిగా ఒక అభిప్రేపణలేఖను పంపెను.

మూడురాజ్యాల అధిపతుల సమావేశంలో పత్రికావిలేఖరులను చాలా తృణీకార భావంతో చూచారు.

ఈ సమావేశ కాండలో కొంతవరకు బ్రిటిషుప్రభుత్వమే ఆధ్వర్యము వహించెను. పత్రికా విలేఖరులకు సంబంధించిన ఏర్పాట్లుకూడా వారే చేశారు. కాని యీసమావేశంలో బాధ్యతగల ఒక రాజ్యం కాబట్టి అధికారులు యీ పత్రికావిలేఖరుల విషయంలో చేయబడిన ఏర్పాటులను లక్ష్యం చేయలేదు. ఈ సమావేశంలో చర్చలు జరిపెడి ప్రభుత్వాధికారులకు పత్రికావిలేఖరులు తోడ్పడి వారికి అనుకూలంగానే ప్రవర్తిస్తూండినప్పటికి పత్రికావిలేఖరులపలవాలను వారు లక్ష్యంచేయలేదు. ఈ రీతిగా విలేఖరులను నిర్లక్ష్యంచేయడం ముమ్మాటికి జరిగినే సమావేశములకు మార్గదర్శకము కాకుండ మాడవలెనని కోరుచున్నాము.



స్వస్థిక్ ఆయిల్ మిల్సు, లిమిటెడ్. (Reduced) వాడాల, బొంబాయి 15.
టెల్సుడిపో : 21 బేకరీస్ట్రీట్, జి. టి. మదరాసు.



మార్గోసబ్బును వాడి మీ ముఖమునుండి మచ్చలులేకుండ చేసికొనుడు. ఆపబ్బునుండి బహుల్వ్యాధులు క్రిమిసంహారక మగు వేపయొక్క చర్మమును సైభాగ్యమును కేవలము పరిశుద్ధ పరచుటయేకాక, ఆది నున్నితమైన ప్రతి చర్మరంధ్రములోకి ప్రవేశించి ఆచటి మలినము యావత్తు పోగొట్టును. శరీరము మృదువుగాను కోమలముగాను నుండి ఎంతో హాయిగా నుండును.

మార్గోసబ్బు మాత్ర మీ వేపనూనెతో తయారుచేయబడును. చర్మ నిపుణులయొద్దనేర్చుకొనుటలో వేపనూనెశుద్ధీకరణమునకు చాల శ్రమమైనది. అది మీ ముఖలావణ్యమును నిలబెట్టును.

మార్గో సబ్బు

టాయిలెట్ & మెడిసినల్, కలకత్తా కెమికల్ కంపెనీ, లిమిటెడ్.

(2) పేజీ చూడుడు

(4-వ పేజీ చూడుము)

PERSONAL

ద్వ్యయమున్యాయనము అనగా (దత్త స్వీకారము లేకుండా, జనక కుటుంబముతోపాటు, పాలకకుటుంబముతో కూడా చేరిపోవుట) జరుపుకున్న హింమా కుటుంబములయొక్క చిరునామాలను తీసివేసి వాటితో ఈక్రింది చిరునామాను తేలుపుచున్నాము. గుంటూరు శివరామయ్య, C/o కొణిదెన నారాయణరావు పంతులు గారు, అడ్వకేట్, గుంటూరు, బ్రాడీపేట.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా లి॥

బ్రాంచి యొకటి ఏలూరులో 1-12-43 తేదీన తెరవబడినది. ఈ బ్యాంకు బ్రాంచీలు త్వరలో నే గుంటూరు - తెనాలి యందు గూడ తెరవబడును.

డా॥ వి.వి.ఆర్. సదాశివరావుగారు

(రిజిస్టర్డ్ డి. యం. ఓ.)

కాకినాడ వచ్చి యథాప్రకారం కంటివైద్యంచేస్తూవున్నారు. ఈమధ్య పీడ యిక్కడ లేక ప్రజలు యిబ్బందిపడినారు గాన యీ ప్రకటన చేయడమయినది.

ఓలేటి శేషగిరిరావు, బ్రా॥ గిరి అండ్ కో., కాకినాడ.

తోట విత్తనములు

12 ప్యాకెట్లు పూలవిత్తనాలు	రు. 1-8-0
,, ,, ఇంగ్లీషు కూరలవిత్తనములు	రు. 3-0-0
,, ,, యిండియన్ కూరలవిత్తనములు	రు. 1-8-0
,, రకాలు పండ్లమొక్కలవిత్తనములు ...	రు. 6-0-0
,, రకాల రోజాపూల చిత్తనములు ...	రు. 6-0-0
,, రకాల కోసులు	రు. 6-0-0

ఎం. దేవప్ప అండ్ సన్స్, స్థిరచిత్త, బెంగుళూరు సిటి.

నోటీసు

శ్రీ రాజా బొమ్మదేవర నాగన్న శాయుడు బహద్దరు జమీందారుగారు యేలూరు జిల్లాకోర్టు ఫయిల్ ఐ. పి. 8/37 లో చాఖలుచేసిన కాంపోజిషన్ స్కీమును సదరు ఆసిఫ్ కోర్టువారు అంగీకరించి యిని సాల్వెన్సీ రద్దుపరచినారు. యింతవరకు పశ్చిమ గోదావరిజిల్లా ఆఫీషియల్ రిసీవరు గారు ఐ. పి. 2/41 నెంబరులో మేనేజిచేసిన యావదాస్తులు జిల్లాకోర్టువారి ఫుల్ స్కీము మరతులప్రకారం గ్యారంటీదారు అయిన మాయందు వెస్టు చేయబడినవి. సదరు ఆస్తులు యాజమాన్యాన్ని నేను శ్రీ రిసీవరుగారి వద్దనుంచి ది 2-12-43 తేదీన వప్పచెప్పుకుని స్వాధీనము చేసుకున్నాను యింతటినుంచి సదరు ఆస్తులు నావల్ల మేనేజిమెంటు చేయబడును.

(సం) శ్రీ రాజా బొమ్మదేవర లక్ష్మీ చాయాదేవమ్మ బహద్దరు జమీందారిణిగారు, ఏలూరు.

నోటీసు

హనుమకొండ (డొక్క-ట్) వి. ఎం. మిషన్ హాస్పిటల్ స్టాపుకు ఒక క్రిస్టియన్ లేడి డాక్టరు కావలెను. ఆమెకు తెలుగు తెలిసియుండవలెను. లేదా నేర్చుకొనుటకు యిష్టపడవలెను. వివరములకు సూపరింటెండెంటుగారి పేర వ్రాయుడు.

మద్రాసు, గవర్నమెంటు కొక్

స్టయిల్ యిన్‌స్టిట్యూటులో అసిస్టెంటు రీసర్చి డిజైనర్ ఉద్యోగమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి. వేలకు నిర్ణీత జీతము రు 80/- లు. అర్హతలు, పుట్టినతేదీ తెలుపుచు, యోగ్యతాపత్రములతో దరఖాస్తులు పంపుకొనవచ్చును. ప్రస్తుతము యీ ఉద్యోగము ఒక సంవత్సరమువరకు మంజూరు చేయబడినది. దినువ తెలిపిన అర్హతలు కల వారే దరఖాస్తు పెట్టుకొనవలెను.

1. రికగ్నైజ్‌డ్ శాబడిన స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ ఆండ్ క్రాఫ్ట్స్‌లో, డిజైనింగునందు డిప్లొమాలోను జయప్రదముగా పూర్తిచేసియుండవలెను. లేదా సర్టిఫికేటు పొందియుండవలెను.
2. మరియు నూలు నేతగుడ్డలకు తగిన డిజైనులు తయారుచేయ గలిగియుండవలెను.

ఇదివరకే గవర్నమెంటు ఉద్యోగములో లేనివారు 30 సం॥లకు చాటని వయస్సుకలిగియుండవలెను. దరఖాస్తులు, మద్రాసు, శాంతోం, బ్రాడ్‌వే యిల్ పోస్టాఫీసు రిజిస్టర్డ్ కమిషనరుగారికి, 1943 డిశంబరు 20-వ తేదీలోగా అందవలెను.

దరఖాస్తుదారులు, కోరబడినచో, వారి స్వంత ఖర్చులతో, మద్రాసునందు బ్రాంచి ఆఫీసు రిజిస్టర్డ్ కమిషనరుగారిని సంప్రదించుటకు సంసిద్ధులై యుండవలెను.

ప్రకటన

ఖమ్మంమెట్టు (నైజాము) లో మా ఆంధ్రదిన, సచిత్రవార, భారతి పత్రికలను వారి స్వంత బాధ్యతమీద అమ్ముటకు శ్రీ పి. పాలంకయ్య గారిని 4-12-43 నుండి మా న్యూస్ పెండరుగా నియమించినాము.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

గంటలపంచాంగం

స్వభాను సం॥ మార్గశీర్ష శు॥ ఏకాదశి 1943 నం॥ డిసెంబరు 7 మంగళవారం

మం॥ ఏ రా 12 49 కే రా 6-48 వర్జ్యం ఉ 7-22 ల 8-54 కు.

శు॥ ద్వాదశి డిసెంబరు 8 బుధవా

ము ద్వా రా 11-32 అ॥ సా 6-2 వర్జ్యం ఉ 2-10 ల 3-48 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ మార్గశీర్ష శు॥ దశమి సోమవారము

దివ్యస్మరణ

వీరపూజ, మానవజాతియం దనాదిసిద్ధమను సంప్రదాయము. యుగయుగములుగ ప్రవర్ధమాన మగు ప్రపంచ విజ్ఞానమునకును మానవాభ్యుదయమునకును వీర పూజయే చాలవరకు కారణమన్న ఋతిశయోక్తిగాదు. స్వతసిద్ధముగ ఉర్వల స్వభావులగు వా రెందరో వీరపూజావలననే అత్యంత శక్తి సంపన్నులై మహత్తర కార్యముల సాధింపగల్గిరి. ఇట్టి వీరపూజ వలన వ్యక్తులే గాక, అనేకజాతులు గూడ వినిరసాధ్యము లగు ఆత్మ శక్తిని, ఒకు: తితదీప్తిను సాధించుకొనునున్నవి. నేడు ప్రపంచమందలి బలవత్తరమగు నాగరకజాతులలో, ఏదో ధమగు వీరపూజ లేని జాతిని గాంచుట దుస్సాధ్యము. భారతీయులకు, ందు ముఖ్యముగ ఆంధ్రుల కిది పరిచితమైనది గాదు. ఆంధ్రదేశ చునం దీ వీరపూజ అనాది సిద్ధముగ వచ్చుచున్నది.

ఈ విధముగ ప్రజలయం దన్ని పథ ములవారి మన్ననలను పొందగల్గుట సామాన్య విషయము గాదు. సర్ ఎం. వేంకటసుబ్బారావుగారు నుండివి నటుల, రాఘవేంద్రరావుగారి అసా ధారణమగు ప్రతిభా విశేషములును నిరంతర పరిశ్రమయు, కార్య దీక్షయు, ఇందు కు కొంతవరకు కారణమను విషయము నిజమే కాని వీని యన్నింటికంటెను గూడ జయకరుగారు నుండివి నటుల రాఘ వేంద్రరావుగారి స్వార్థరహిత దేశసేవాపరాయణతయు జాతీయ ఆత్మగౌరవ రక్షణదీక్ష యు, భారత స్వాతంత్ర్య తృష్ణయు, అధికారవర్గమున కాతనిపై భక్తి గౌరవముల పెంపొందింప జేసినవి. అవియే భారతప్రజాహృదయమున గూడ పూర్వగ ఆకర్షించిన వి నిమ్మలుమ ప్రజాసేవా నిరతుడై పత్తుమునం దున్నను, ప్రజాగౌర వము బడయుటనటకు రాఘవేంద్ర రావుగారి జీవితమే నిదర్శనము.

రాఘవేంద్రరావుగారు దేశ స్వాతంత్ర్యసాధనకు అనుసరించిన మార్గములకును పద్ధతులకును ఇశ్వర దేశారాధకులను సరించు చున్న మార్గమునకును, పద్ధతులకును చాల భేదముండ వచ్చును. వ్యక్తుల హృదయపరిణతిని బట్టియు, చిత్త ప్రవృత్తిని బట్టియు పద్ధతులు మారు చుండును. ఒక్కే లక్ష్యమును సాధించుటకు భిన్న మార్గములు రండ వచ్చును. ఎవరి కుచిత మని సోచిన మార్గముల ననునరించుట ప హజము. అంతమాత్రమున లక్ష్యములయందు భేదము గలదని కలంపరాదు. ఇట్టి వీరపురుషుల చివ్యసంస్మరణము ప్రతి జాతికిని అభ్యుదయ సాధకము.

జర్మనుల నెదిర్చి యుద్ధం చేస్తాము

ఇటలీరాజును తొలగించుటకు బడోగ్లియో ఆక్షేపణ

లండను, డిశంబరు 5:— బడోగ్లియోతో రూటరు ప్రత్యేక విలేఖరి దక్షిణ ఇటలీలో కలిసికొని మాట్లాడగా బడోగ్లియో ఈ క్రింది విషయములను తెలియజేసెను:—

ఇటలీలో పోరాడుచున్న అమెరికన పంచమసైన్యంతోను, బ్రిటిష్ అష్టమసైన్యం కోను కలిసి ఇటాలియను సేనలుకూడా జర్మనులను యెదిరించి పోరాడవలెనని కోరు చున్నాడు. సార్డీనియాలోను, కార్సికా వీలలోను జర్మనుల నెదిరించి ఇటాలియన సేనలు చాలా ధైర్యంగా పోరాడియున్నవి. ఇటాలియను సేనలకు ఆయుధపరికరములు సమృద్ధిగా లేవు. రోమునగరంలో 6 పార్టీల వారు నాతో ఏకీభవించారు. ఫాసిజమును కూడ ముట్టించవలెనని నీన్నీ, జర్మనుల నెదిరించి పోరాడుట కొరకై మిత్రమండలితో ఏకీభవించ వలెనన్నీ యీ అయి పార్టీలవారున్నూ అంగీకరించారు. అందువల్ల నేను వెంటనే ఫాసిస్టుపార్టీని రద్దుచేశాను.

ఇటలీలోని దక్షిణ పరగణాల వారు మాత్రము ఇటలీరాజును తొలగించవలెనని కోరినంతమాత్రమున తొలగింప వీలులేదు. ఇటలీ ఉత్తర ప్రాంతమువారు దక్షిణ ప్రాంతమువారు కూడా కోరితేనే రాజును తొలగింప వీలగును. దేశంలోవున్న సంస్థలన్నియు ఫాసిస్టు పార్టీతో నిండియున్నందున యాత్తు పరిపాలనాచక్రము విచ్ఛిత్తు కాకుండా ఫాసిస్టుపార్టీని ఒక్కసారిగా రద్దుచేయడం సాధ్యంకాదు.

ఫ్రాన్సువై మిత్రవిమానదాడి

లండను, డిశంబరు 5:— ఆక్రమిత ఫ్రాన్సులోని కొన్ని ప్రాంతాలమీద ఆదివారంనాడు బ్రిటిషువిమానాలు దాడివెడలి బాంబులువేసెను. అచట జరిగిన విమానపోరాటంలో 11 జర్మను పోరాటవిమానాలు ధ్వంసమైనవి. మిత్రవిమానాలలో ఒక పోరాటవిమానమున్నూ 11 బాంబరు విమానములున్నూ కన్పించుటలేదు. 2 బాంబరువిమానాలతోబాటు ఫ్రెంచివారికి చెందిన మరి రెండు విమానములుకూడా తిరిగిరాలేదు.

రోగాచేవుకు 9 మైళ్లలో రష్యనుసేన

క్రెమెంచెగ్గుకు నైరుతిగా తీవ్రయుద్ధం

మాస్కో, డిసెంబరు 5:— ప్రొపోయిస్కుకు వాయవ్యంగా జర్మనులు కొత్త సేనలను తీసికొనివచ్చి అనేక పర్యాయములు ఎదురుదాడి సాగించారు కాని, వెనుకకు తరిమివేయబడిరి.

రష్యనుసేన లిప్త్ డు రోగాచేవుకు 9 మైళ్లు మారంలో ఉన్నాయి. ప్రొపోయిస్కునుంచి ముందుకు పోతున్న రష్యన్ సేన మొగిలేవుకు ఆగ్నేయంగా 20 మైళ్ల దూరంలో చేరియున్నది.

క్లిన్‌కు పోయే మార్గములవద్ద పోరాటం జరుగుతోంది. నీపరునది లేవులను రష్యనులు దాటి రాకుండా నిరోధించుటకును, శేవును రక్షించుకొనుటకున్ను జర్మనులు ధీకరంగా పోరాడుతున్నారు. ప్రొపోయిస్కుకు వాయవ్యంగా జర్మన్ సేనలను వెనుకకు తరిమివేసి, మూడు ముఖ్యమైన జర్మన్ దుర్గను స్థానములను స్వాధీనులు డిసెంబరు 5 తేదీని పట్టుకొన్నారు.

కొలది దినములక్రిందట కీవ్‌దారిశోటంగు వద్ద జర్మనులు దిగి వోరోశ్‌బ్లోను మరొక రెండు బలమ ప్రాంతాలను ఆక్రమించారు కాని, డిసెంబరు 5వ తేదీని అచటి నుండి జర్మనులను రష్యనులు తరిమివేశారు. 500 మంది ఖైదీలుగా పట్టుకున్నారు. 800 మంది శత్రుసైనికులు యుద్ధంలో హతులైరి.

డిసెంబరు 4వ తేదీని అన్నిరంగాలలోను 34 జర్మనుల విమానాలున్నూ, 29 జర్మన ట్యాంకులున్నూ నాశనమైనవి.

క్రెమెంచెగ్గుకు పడమరగాను నైరృతిగాను రష్యనులు ముందడుగులు తీవ్రంగా పోరాడుచున్నవి. జర్మనుసేనలు తాలూకు పట్టుదిట్టమైన స్థావరములను యీ రష్యన్ ట్యాంకుదళములు పట్టుకొన్నపిమ్మట రష్యన్ కొల్బలమువచ్చి ఆక్రాంతాలను ఆక్రమించ గలదు. చెర్కాసీవద్ద రష్యనుసేనలు తిరుగు దాడులను సాగించగా రష్యనులు తీవ్రంగా నిరోధించి వారిని వెనుకకు తరుమగొట్టిరి.

ఇటలీయుద్ధము:

కాలాబ్రిటో బ్రిటిష్ వశమైనది

బర్సాగ్లాను తిరిగి జర్మనులు పట్టుకొన్నారు

లండను, డిశంబరు 4:— అమెరికను పంచమసైన్యంలో ఉన్న రూటరు ప్రత్యేకవిలేఖరి యిలావ్రాయుచున్నాడు: కాలాబ్రిటో అను గ్రామంలోనికి బ్రిటిషు సైనికులు ప్రవేశించారు. ఇది కాసినోవర్వతపంక్తికి దక్షిణదిశయం దున్నది. మిగ్నానోపు 3 మైళ్ల నైరుతిగా ఉంది. కాసినో పర్వతంమీదా మిత్రసేనల వశ మందే ఉన్నది. మాగిమోరా పర్వతముమీద నున్న జర్మనుసేవనగూడా అమెరికనుసేన లధిమిపేసెను. మాగిమోరా పర్వతము మిగ్నానోపు పడమరగా 4 మైళ్లదూరంలో ఉంది మిగ్నానోపు పడమరగా యుద్ధం జరుగుచున్నదేగాని మిగ్నానో మిత్రసేనలకు వశమైనట్లుగా వార్తలు రాలేదు.

ఓర్సాగ్నాను తిరిగి జర్మనులు ఆక్రమించారు. ఇది సాంగ్రోనదికి 9 మైళ్లు ఎగువగా ఉంది. ఓర్సాగ్నా అనే గ్రామం ఇంతవరకు బ్రిటిషు అష్టమసైన్య వశంలో ఉంది. ఇది లాన్సియానోకు పడమరగా 5 మైళ్ల దూరంలో ఉంది. సాంగ్రో నుంచి ఉత్తరంగాపోతే హద్దుతిరిగి తూర్పుగా వంపుతిరిగేసోట ఓర్సాగ్నా వున్నది. దీనిమీదకు జర్మనులు పెద్దటాంకుసహితంగా దండెత్తివచ్చారు. గార్డీయాగ్రీకివద్ద జర్మనులు చాలా పట్టుదలతో నిలుపబడి పోరాడుతున్నారు. నిన్నటి దినమంతా ఆక్కడ పోరాటం జరుగుచునే యున్నది.

ఇటలీలోవున్న జర్మనుసేన

ప్రస్తుతం ఇటలీలో 9 డివిజనుల జర్మన్ సేన (సుమారు 1,80,000 సేన) మాత్రమే వున్నది.

ఇందులో 4 డివిజనులసేన బ్రిటిషు ఆష్టమసైన్యంతో పోరాడుతున్నది.

బర్లినులో లూటీలు చేసేవారికి మరణదండన

స్టాకుహోం, డిశంబరు 4:— బర్లినునగరంలో లూటీలు చేసేవారిని నిర్దాక్షిణ్యంగా తుపాకులతో కాల్చి చంపివేస్తామని హెచ్చరిస్తూ గోడలమీద పెద్ద నోటీసులను జర్మన అధికారులు నేడు శని వారం అంటించిరని స్వీడెనులోని ఆఫ్టన్ బ్లాడెటు పత్రికకు బర్లినువిలేఖరి వ్రాసెను.

సామ్రాజ్యంపరిత్యాగంవల్ల ఆర్థికలాభం చేకూరును

బ్రిటనుకు లాయొయిషరు హితము

మాంట్రియల్, డిసెంబరు 5:— భారతదేశమునకు స్వాతంత్ర్యము యిచ్చుట వల్ల బ్రిటనుకు ఆర్థికముగా లాభము కలుగునని భారతదేశస్వాతంత్ర్యమును యెడతెగని వాదాభిమానముకల అమెరికను గ్రంథకర్త లూయిఫిషరుగారు 'సామ్రాజ్యము' అను తన గ్రంథములో చెప్పుచున్నాడు. ఈ వాదము చర్చిలుగారికి నచ్చదనిగూడ అతను వ్రాశారు.

భారతదేశమునకు స్వాతంత్ర్యమిచ్చుట వల్ల ఆర్థికముగా యింకా యెక్కువలాభములు, సైనికబలము బ్రిటనుకు కలుగును. రాజకీయములలో సైతము, తమహక్కులను బలవంతెట్టుకొనుటకై ఆసియాఖండ ప్రజలు పోరాడుచున్నారు. ఇకముందు సామ్రాజ్యులవల్ల నష్టమేగాని - లాభముండదు సామ్రాజ్యుకుల దేశములు విశేషముగా ప్రవర్తించి మర్యాదగా తప్పుకొనుచో వానికి యెక్కువలాభము కలుగునని ఫిషరు గారి అభిప్రాయం.

చేనేత పరిశ్రమ ఉపసంఘం

మదరాసు, డిసెంబరు 4:— చేనేతపరిశ్రమ ఉపసంఘం నిన్న సర్. ఫ్రెడరిక్ బ్లోన్నుగారి అధ్యక్షతను సమావేశమైనపుడు టోకు వ్యాపారస్తులకు వుండే బలసిన లాభాలు (20%) లోను చాలా వరకు తగ్గించి చేనేతగాండ్రకు యెక్కువ లాభం కలుగచేయాలని నిశ్చయించినదనియు, రంగులు రసాయనద్రవ్యముల ధరలు కంట్రోలుచేసి ఆసరకు ఎక్కువభాగం చేస్తగానకు ఒసంగవలెనని యు ఆశాఖ పరిపాలనాధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఒసంగవలెనని యు ప్రభుత్వంవారికి శిఫార్సు చేసిరి.

పవరులూమ్సును చేనేత పరిశ్రమగా గించరాదనియు, మదరాసు ప్రభుత్వంవారు యికర రాష్ట్రములకన్న నూలు ఎగుమతి నిర్బంధమును తగ్గించవలెనని యు, ప్రభుత్వం వారిని కోరిరని తెలియచున్నది.

సర్ వెంకటసుబ్బారావు గారి ప్రసంగం

(1-వ పేజి తరువాయి)

ణను కలిగించుచున్నది. వారు ఆత్మగౌరవమును నుంచేనియం లేకుండ నీచముగా ప్రవర్తించుచున్నారు. తమ ప్రవర్తనవల్ల జాతీయ ఆత్మగౌరవమునకు భంగము కలుగునని వారు గుర్తించుచున్నారు. జాత్యభిమానకారమగు సహాయకరమే యైనను జాతీయ ఆత్మగౌరవమువల్ల ప్రతిబంధమే యైనను సంకుచిత బోధము కలుగునని ఆశించుచున్నాను. గాలివానవల్ల ప్రజలు పడుచున్న కష్టనష్టాలు సానుభూతిని ఆవిష్కరించినవి. ఆంధ్రమహాసభ కార్యదర్శి యగు శ్రీ హరిసర్వోత్తమరావు గారు 22వ తేదీన ఈ ప్రాంతములకు వచ్చి యిప్పుడే వెళ్లిపోయిరి. ఈ ప్రాంతములలో జరిగిన భీభత్సమును, ప్రజలుపడుచున్న ఆగచాట్లను ఆయన స్వయముగా చూచెను. ఈ ప్రజలకు సహాయముచేయు సమస్త కార్యక్రమమునకు ఆంధ్రమహాసభ సహాయముగా పరిణమించినది. కావున మీరు ఉదారభావముతో సహాయము చేయవలెనని కోరుచున్నాము. డిసెంబరు 11వ తేదీన మద్రాసులో ఆంధ్రమహాసభ స్థాయిసంఘసభ సమావేశము జరుగుననియు, మీరు సభకు విచ్చేయుదురనియు తెలియచున్నది. కనుక డిసెంబరు మొదటివారములో మీరు మద్రాసు వెళ్లుప్పటికి స్థితిగతుల వన్నిటిని మాచివెళ్లమని ప్రార్థించుచున్నాము. ఇట్లు చేయుచో ఆన్ని సంగతులను సభవారికి తెలిపి, సభద్వారాగూడా తగిన సహాయము చేయింపవీలగును. మీ రిచ్చుటికి వచ్చుటవల్ల ఈ ఉద్యమమునకు బలము, తోడ్పాడు కలుగును.

మా కమిటీవారు గావించిన విజ్ఞాపనమును యిందుతో పొందుపరుచుచున్నాను.

సర్ విజయాగారి ప్రత్యుత్తరము

నవంబరు 30 తేదీన సర్ విజయాగారు కాసీనుండి శ్రీ శాస్త్రీగారికి ఈ క్రింది ప్రత్యుత్తరము వ్రాసిరి:—

26 తే మీరు వ్రాసిన లేఖ కంతయు వృత్తజ్ఞుడను. మీ కమిటీవారు గావించిన విజ్ఞాపనమును గూడ నేను చదివితిని. మీరును మీసంఘమువందలి యితర సభ్యులను ఈ సందర్భమునందు శ్రద్ధగలవారందరి కృతజ్ఞతలను, ప్రశంసలను పాత్రులగుచున్నారని వేరుగా చెప్పవలెనా? మీకృషి యెంతయు ప్రశంసనీయము. మీరు సంపూర్ణమగ విజయము కలుగునని ఆశించుచున్నాను. గాలివానవల్ల ప్రజలు పడుచున్న కష్టనష్టాలు సానుభూతిని ఆవిష్కరించినవి. ఆంధ్రమహాసభ ప్రతినిధులు స్థితిగతులను స్వయముగా చూచి, ప్రజల కష్టనష్టాలు తగ్గించుటకు చేయదగినవన్నియు చేయవలెనని ప్రచండ భీభత్సము వివరముగా వెల్లడించినది. ఆందుకనే డిసెంబరు 19 తేదీ చిత్తూరులో సాయి సంఘసభ సమావేశమగుచున్నది. మీరు చేలా నైనంతవరకు సహాయము చేసెదమని నాపక్షమునను, ఇతర సాయిసంఘ సభ్యుల పక్షమునను నేను నిశ్చయముగా చెప్పగలను.

కలకత్తాలో క్షుధార్తుల మరణాలు

కలకత్తా, డిసెంబరు 5:— నిన్న కలకత్తాలోను పరిసరప్రాంతాలలోను దిక్కులేని క్షుధార్తులు 44 మంది ఆస్పత్రులలో చేర్పబడిరి. వారిలో 20 మంది మరణించిరి. 18 మంది ఆస్పత్రినుండి విడుదలిచేయబడిరి. ఈ వార్తప్రకటింపబడు నప్పటికి 5 ఆస్పత్రులనుండియో కొక్కవివరాలు లభించాయి.

గత డిసెంబరు 1వ తేదీవరకు 15,986 మంది దీవజనులు కలకత్తాలోను చుట్టుప్రక్కలను ఉన్న ఆస్పత్రులలో చేర్పబడిరి. వారిలో 5,989 మంది మరణించారు. 7,974 మంది ఆస్పత్రిలో చికిత్సానంతరం పంపివేయబడిరి. దీనజనులకు చికిత్స నొసంగెడి ఆస్పత్రులు 9 కలవు.

ఈ ఆస్పత్రులలో క్షుధార్తులే ముఖ్యంగా చేర్పబడుచున్నారు. విడువల చేసిన వారిని ఔమనివారణకేంద్రములకు పంపుచున్నారు.

బెంగాలు రాష్ట్రంలో దీనులను క్షుధార్తులను చేర్చుకొనే ఆస్పత్రులు 109 కలవు. ఔషధశాలలు 65 కలవు. ఔషధం దొరుణంగావున్న ప్రాంతాలలో 60 ఆస్పత్రులను తెరిచారు. 600 ఔషధశాలలనుకూడా కొత్తగా ఏర్పాటుచేశారు. మిలిటరీస్టోర్సులోనుండి చాలా మందులను యీ ఆస్పత్రులకు ఔషధశాలలకు ఇండియను మెడికలు సర్వీసు డైరెక్టరు జనరలుగారు సప్లయి చేస్తున్నారు.

మదరాసు కాన్సొలేషను

మదరాసు, డిసెంబరు 6:— మదరాసు విశ్వవిద్యాలయం సెనేటు హాల్‌లో ఫిబ్రవరి 25 వ తేదీన జరుగును.

చికాకోలు డివిజనులో తుపాను భీభత్సము

నష్టపడినవారియెడల సర విజయాగారి సానుభూతి

డిసెంబరు 19 తేదీన చికాకోలులో స్థాయిసంఘ సభ

చికాకోలు డివిజనులో నిటీవల వీచిన ప్రచండ గాలివానవల్ల నష్టపడినవారికి సహాయము చేయవలసినదని కోరుచు చికాకోలు డివిజనల్ సైక్లోన్ రిలీఫ్ కమిటీ సంయుక్త కార్యదర్శి బి. వాసేశ్వరరావు గారు ఆంధ్రమహాసభాధ్యక్షుడగు సర్ విజయాగారికి ఈ క్రింది విజ్ఞప్తి గావించిరి:—

ఇటీవల చికాకోలు డివిజనులో వీచిన భయంకరమైన తుపానువల్ల 600 గ్రామములలో యిదివరకెన్నడు కని విని యెరుగనంటి విశేషనష్టము కలిగినది. ఆంధ్రమహాసభ కార్యదర్శి యగు శ్రీ హరిసర్వోత్తమరావు గారు 22వ తేదీన ఈ ప్రాంతములలో పర్యటించి యిప్పుడే వెళ్లిపోయిరి. ఈ ప్రాంతములలో జరిగిన భీభత్సమును, ప్రజలుపడుచున్న ఆగచాట్లను ఆయన స్వయముగా చూచెను. ఈ ప్రజలకు సహాయముచేయు సమస్త కార్యక్రమమునకు ఆంధ్రమహాసభ సహాయముగా పరిణమించినది. కావున మీరు ఉదారభావముతో సహాయము చేయవలెనని కోరుచున్నాము. డిసెంబరు 11వ తేదీన మద్రాసులో ఆంధ్రమహాసభ స్థాయిసంఘసభ సమావేశము జరుగుననియు, మీరు సభకు విచ్చేయుదురనియు తెలియచున్నది. కనుక డిసెంబరు మొదటివారములో మీరు మద్రాసు వెళ్లుప్పటికి స్థితిగతుల వన్నిటిని మాచివెళ్లమని ప్రార్థించుచున్నాము. ఇట్లు చేయుచో ఆన్ని సంగతులను సభవారికి తెలిపి, సభద్వారాగూడా తగిన సహాయము చేయింపవీలగును. మీ రిచ్చుటికి వచ్చుటవల్ల ఈ ఉద్యమమునకు బలము, తోడ్పాడు కలుగును.

మా కమిటీవారు గావించిన విజ్ఞాపనమును యిందుతో పొందుపరుచుచున్నాను.

సర విజయాగారి ప్రత్యుత్తరము

నవంబరు 30 తేదీన సర్ విజయాగారు కాసీనుండి శ్రీ శాస్త్రీగారికి ఈ క్రింది ప్రత్యుత్తరము వ్రాసిరి:—

26 తే మీరు వ్రాసిన లేఖ కంతయు వృత్తజ్ఞుడను. మీ కమిటీవారు గావించిన విజ్ఞాపనమును గూడ నేను చదివితిని. మీరును మీసంఘమువందలి యితర సభ్యులను ఈ సందర్భమునందు శ్రద్ధగలవారందరి కృతజ్ఞతలను, ప్రశంసలను పాత్రులగుచున్నారని వేరుగా చెప్పవలెనా? మీకృషి యెంతయు ప్రశంసనీయము. మీరు సంపూర్ణమగ విజయము కలుగునని ఆశించుచున్నాను. గాలివానవల్ల ప్రజలు పడుచున్న కష్టనష్టాలు సానుభూతిని ఆవిష్కరించినవి. ఆంధ్రమహాసభ ప్రతినిధులు స్థితిగతులను స్వయముగా చూచి, ప్రజల కష్టనష్టాలు తగ్గించుటకు చేయదగినవన్నియు చేయవలెనని ప్రచండ భీభత్సము వివరముగా వెల్లడించినది. ఆందుకనే డిసెంబరు 19 తేదీ చిత్తూరులో సాయి సంఘసభ సమావేశమగుచున్నది. మీరు చేలా నైనంతవరకు సహాయము చేసెదమని నాపక్షమునను, ఇతర సాయిసంఘ సభ్యుల పక్షమునను నేను నిశ్చయముగా చెప్పగలను.

స్థానిక వార్తలు

మదరాసు బారుకౌన్సిలు ఎన్నికలు

మదరాసు, డిశంబరు 6:— మదరాసు బారుకౌన్సిలుసకు యీ దినువరాతు పథ్యులుగ ఎన్నుకొనబడిరి:—

పి. వి. రాజమన్నారు, వి. గోవిందరాజాచారి, బుచ్చి జగన్నాథదాసు, వేదాం భగవంతుల్లు, పి. చంద్రరెడ్డి, కె. రామకృష్ణుడు, ఎస్. వెంకటేశ్వరయ్యంగారు, చింతపంట రాఘవరావు, బహీరు అహమ్మద్, ఎ. రామచంద్రయ్యగార్లు (గుంటూరు)

మింటుపీఠికలో నొక డా॥ తనయింట నగలు నగదు రూ 8000 విలువగలవని దొంగిలించ బడినట్లు పోలీసుకీ రిపోర్టుచేసెను.

ఆంధ్ర విద్యార్థి విజ్ఞానసమితి

ఆంధ్ర విద్యార్థి విజ్ఞానసమితి ఆధ్యక్షులు పట్లు ప్రాయమున్నాగు:—

సై సమితి స్థాయిసంఘము నిన్న సాయింత్రము ఆంధ్ర మహాసభలో సమావేశమై ఈ క్రింది కార్యనిర్వాహకవర్గమునకు, ఎన్నుకొనిరి.

ఆధ్యక్షులు:—శ్రీ వి. రామేశచంద్ర నాదారి (ఎంజినీరింగు).

ఉపాధ్యక్షులు:—(1) శ్రీ పి. రామచంద్రరావు (క్రైస్తవకళాశాల), (2) శ్రీ పి. జగన్నాథి (వెటర్నరీ), (3) శ్రీ ఎ. వంగల్వరెడ్డి (లయోలా).

కార్యదర్శి:—శ్రీ పి. ఓబులరెడ్డి (పచ్చియప్ప).

సహాయ కార్యదర్శి:—శ్రీ జి. రామకృష్ణయ్య (టీచర్స్).

కోశాధికారి:—శ్రీ టి. యస్. విశ్వనాథరెడ్డి (న్యాయకళాశాల).

వాషింగటను, డిసెంబరు 5:—

మాస్కోనిర్ణయములపై వ్యాఖ్యానిస్తూ, బ్రిటను, అమెరికా, రష్యాలు కలిసి ఒకేశక్తిగ నిలిచి ఒకేజేటున శత్రువును తెగనేయడానికి మాస్కో చర్చలమూలాన వీలయినదని ఒకపత్రికకు సంచేషం పంపుతూ క్రెసిడెంటు రూజువెల్టు అందులో ప్రకటించినాడని తెలియవచ్చింది.

నోటీసులు

కడపటవున్‌లో సందా చిన్న సుబ్బయ్య బుక్కిరెడ్డి అంకయ్య అను వీరుతో జరుగుచున్నవుండిన జవుళి అంగడి తాలూకు దస్తరములను కడప సబ్ జడ్జి కోర్టులో O. S No. 8/1943 రు లోని వాదులు సందా నాగభూషణం, సుబ్బరాయుడు, సందా రంగమ్మగార్లు ది 6-9-1943 తేదిన విక్రయించుకొని సదరు బుక్కిలను స్వాధీనపరచుకొనియున్నారు. సదరు సబ్ జడ్జికోర్టువారి వుత్తరువుప్రకారం సదరుఫరం మూవత్తు బాకీలు వొట్టుకొనుటకు సందా నాగభూషణం, సుబ్బరాయుడు, రంగమ్మ గార్లు హక్కులకలిగియున్నారు. సదరుఫరంకు యివ్వవలసిన బాకీదార్లు బాకీలను వై సందా రంగమ్మగారికే యివ్వవలసినది. బుక్కిరెడ్డి అంకయ్యకు యివ్వకూడను. అట్లు యిచ్చి వంకట చెల్లకూడదు.

సందా నాగభూషం, సుబ్బరాయుడు

మైనర్ల సంరక్షణకర్త

సందా రంగమ్మ,

గాండ్లపేఠి, కడప.

శ్రీపతిలో యువకు నాగలాపురం

క్రిష్ణయ్య ఇందుకల్ల యావన్మందికి తెలియ జేయడమేమనగా:— నాకొమార్లు (1) నాగలాపురం రామచంద్రుడు (2) నాగలాపురం గోపాలుడు (3) నాగలాపురం రఘునాథుడు వీర్లు లోకులవద్ద తాము స్వంతముగా అప్పులు తీసుచూ వ్యవహరించుచున్నారు. సదరు అప్పులు నాకు యొంత మాత్రం సంబంధపడవు. వార్లకు నా ఆస్తిలో యేలాటి హక్కు సంబంధములు యే మిన్నీ లేవు. యావద్దాస్తిన్నీ నా స్వార్జితముగా వుంటున్నది.

తిరుపతి 5-12-43. } నాగలాపురం కృష్ణయ్య

ఆయుర్వేదౌషధములు

ప్రసిద్ధ ఆరోగ్యమధు:—సెగ సవాయి వ్యాధులకు

అనందసుధ:—బలహీనత, సమస్త వ్యాధులకు

ప్రేమపుష్పము:—సమస్త శుక్రనష్టములకు

రక్షణము:—చర్మవ్యాధులు, రక్తవ్యాధులు

సంజీవ్యామృతము:—స్త్రీల శ్వేతరక్త ప్రదరములకు

N. B. ఇది గాక ఇంకను మా వద్ద 250 రకముల మందులు మా వైద్యగ్రంథములు కలవు.

తయారుచేయువారు:—

డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్సు, రాజమండ్రి.

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్.

హెడ్డాఫీసు: "ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్స"
నార్తుబీచిరోడ్ - మద్రాసు.

లోకల్ ఆఫీసులు:
ఎస్ప్లనేడ్, మౌంటురోడ్డు, ట్రిప్లికేన్, మైలాపూరు,
త్యాగరాయనగరు, పురసవాకం.

మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనచోట్లను బొంబాయిలోను
బ్రాంచీలు సబ్ ఆఫీసులు కలవు.

అనుమతి పొందిన మూలధనము	రు.	ఒకకోటి
ఇస్యూచేయబడి చందాచేయబడిన మూలధనం	రు.	60,00,000
చెల్లించిన మూలధనము (1-11-43)	రు.	28,80,000
రిజర్వు ఫండు	రు.	29,00,000

మొత్తం రాబాదులు రు. 8 కోట్లకు పైగా

సేవింగ్సు బ్యాంక్ ఆకౌంట్లు రు 5/- లనుండి పైగా తీసికొనబడును. దిన వారీ నిలవమీద వడ్డీ సాలుకు 2½% చొ॥న యివ్వబడును.

ఎన్. గోపాల అయ్యర్, సెక్రటరీ.

మీరీ నియమములను పాటించుచున్నారా! ☆☆☆☆

1 501 స్పెషల్ సబ్బు తునకలను పారవేయక క్రొత్తబిళ్లకు అతుకుడు.

2 తడిగా నున్నచోట 501 స్పెషల్ నుంచకుడు.

3 బట్టలకు వెంటనే సబ్బును రాయక, వెచ్చనినీటిలో నాన బెట్టి మరి రాయుడు.

4 ఆజే పనిగా 501 స్పెషల్‌ను వ్యర్థముగా అరుగజేయకుడు.

టాంకో సేల్స్ డిపార్టుమెంటు, మద్రాసు, సికింద్రాబాదు. (డక్కన్)

ది తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్., తాతాపురం & బాంబాయి.

F. S. 4138

ఆంధ్రదేశమున రోగులందరకు

సంపూర్ణారోగ్యంకలుగుతుందనే ధైర్యం యిదిగో!

